జగిత్యాల
నియోజకవర్గం

ప్రజల మాట ప్రగతి బాట

ntnews.com
I
నమస్తే తెలంగాణ
గురువారం 26 అక్టోబర్ 2023

# ఓదార్చి.. భరోసానిచ్చి

**పలువురు బాధిత కుటుంబాలకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శ**



షార్ట్ సర్క్యూట్‌తో సజీవ దహనమైన సంకె చిన్న భూమయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల రూరల్, అక్టోబర్ 25: జగిత్యాల రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బుధవారం పరామర్శించారు. ధర్మారం గ్రామానికి చెందిన కాసాడి సాయన్న అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, కండ్లపల్లి గ్రామానికి చెందిన లోకిని శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాయికల్, అక్టోబర్ 25: వస్తాపూర్ గ్రామానికి చెందిన సంకె చిన్న భూమయ్య విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సజీవ దహనం కాగా అతడి భార్య లక్ష్మి, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సంజయ్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారిని ఓదార్చారు. ఇదే గ్రామానికి చెందిన నాయకులు శ్రీదాసు పాపయ్య, నూకల ఎర్రయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని, వడ్డెలింగాపూర్ గ్రామానికి చెందిన నాగుల నాంప ల్లి గౌడ్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను, కొత్తపేట గ్రామానికి చెందిన శేరి రమణయ్య, సిరికొండ గంగారం, సిలివేరి నర్సయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను, గ్రామ ఉప సర్పంచ్ తల్లి సాయగౌడ్ అనారోగ్యంతో బాధపడుతుండగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. అలాగే కొత్తపేట గ్రామానికి చెందిన నీలి నవీన్ అగ్నిమాపక శాఖలో ఉద్యోగం సాధించగా నవీన్‌ను శాలువాతో ఎమ్మెల్యే సత్కరించారు. రామాజీపేట గ్రామ బీజేపీ సీనియర్ నాయకుడు జుంబర్తి జితేందర్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మూటపల్లి గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అబ్బూరి గంగన్న తల్లి నర్సమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ సంధ్యారాణి-సురేందర్ నాయక్, పార్టీ మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్, సర్పంచులు బెక్కెం తిరుపతి, రమాదేవి మోహన్, రాజేశం, పాలకుర్తి రవి, నందు నాయక్, సుమలత, ఎంపీటీసీ మందుల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, నాయకులు కొల్లూరి వేణు, యూత్ అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు నరేశ్, రమేశ్, పవన్, రాజేశం, రంజిత్, నాగరాజు, అంజయ్య, హరీశ్ రావు, బేతి మల్లారెడ్డి, సూర విజయ్, కోల రాజు, విష్ణు, శ్రీనివాసరావు, సంతోష్ రావు, భరత్ రెడ్డి, శంకర్, సత్యనారాయణ రావు, గంగారెడ్డి, నాయకులు ప్రవీణ్, రమేశ్, షర్ఫొద్దీన్, రాజన్న, శ్రీకాంత్, నాయకులు గడ్డం రాజిరెడ్డి, రాజనర్సు ,శంకర్, మురళి, శ్యాంసుందర్, నరేశ్, వీరేశం, మల్లారెడ్డి, దీపక్ రెడ్డి, ముజహిద్, దేవరాజు, సత్యం రాజు, తిరుపతి, మహేశ్, గంగాధర్, రాజిరెడ్డి, మల్లేశం, హరీశ్, గ్రామ, మండల నాయకులు తదితరులున్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన యువత

**కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్**

జగిత్యాల, అక్టోబర్ 25: జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామానికి చెందిన 60 మంది యువకులు మోతెలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై యువకులు పార్టీలో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మహేశ్, పార్టీ మండలాధ్యక్షుడు సురేందర్ రావు, సర్పంచ్ స్వప్న-రాజేశ్వర్‌రెడ్డి, రైతు బంధు సమితి కన్వీనర్ జుంబర్తి శంకర్, ఉప సర్పంచ్ వెంకటేశ్, యూత్ మండల అధ్యక్షుడు శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షుడు లోకిని చంద్రమౌళి, మండల పార్టీ ఉపాధ్యక్షులు తుమ్మ గంగాధర్, గంగ మల్లయ్య, పిట్ట గంగాధర్, భూమయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీరామ్ భిక్షపతి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముత్తు, నాయకులు దన్నపునేని శ్రీనివాస్, గంగారెడ్డి, పల్లికొండ రాజు, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు అంజయ్య, సతీశ్, మాదాసు రవి, రంజిత్, నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



గిరిజనులతో మాట్లాడుతున్న జాదవ్ అశ్విని

రాయికల్, అక్టోబర్ 25: జిల్లా కేంద్రంలో ఈనెల 27న నిర్వహించే గిరిజన ఆత్మీయ సమ్మేళనానికి గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రాయికల్ జడ్పీటీసీ జాదవ్ అశ్విని పిలుపునిచ్చారు. వస్తాపూర్ తండాలో బుధవారం జడ్పీటీసీ జాదవ్ అశ్విని ప్రభుత్వం పథకాలను ప్రజలకు వివరించి జగిత్యాలలో నిర్వహించే గిరిజన ఆత్మీయ సమ్మేళనానికి తరలి రావాలని కోరారు. అనంతరం వస్తాపూర్ గ్రామానికి చెందిన సంకె చిన్న భూమయ్య విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సజీవదహనం కాగా అతడి భార్య లక్ష్మిని, కుటుంబ సభ్యులను, రాయికల్ మండల బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి జక్కుల రంజిత్ గుండెపోటుతో మృతిచెందగా బాధిత కుటుంబాలను జడ్పీటీసీ పరామర్శించారు. అలాగే అయోధ్య గ్రామంలో లోడి సంస్థ, జర్మన్‌కి చెందిన ప్రతినిధులు ఫిలిప్, మార్విన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచులు భూక్యా యమున-రవి, జీవన్ రెడ్డి-సుమలత, వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రావు, నాయకులు, మహిళలు, ఉప సర్పంచ్ ముజాహిద్, మాజీ సర్పంచ్ దేవరాజు సత్యం రాజు, తిరుపతి, మోత్యా నాయక్ తదితరులున్నారు.

## జడ్పీ సర్వసభ్య సమావేశం వాయిదా

జగిత్యాల, అక్టోబర్ 25: జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేసినట్లు జడ్పీ ముఖ్య కార్య నిర్వాహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జరగాల్సిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం అవసరమైన కోరం లేనందున పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం వాయిదా వేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రూ.1.40 లక్షల విలువైన బ్యాటరీ స్టౌలు పట్టివేత

సారంగాపూర్, అక్టోబర్ 25: జగిత్యాల నుంచి ఊట్నూర్‌కు తరలిస్తున్న రూ.1.40 లక్షల విలువైన బ్యాటరీ స్టౌలు బుధవారం పట్టుకున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, సారంగాపూర్ శివారులో వాహన తనికీల్లో భాగంగా గడ్డం శ్రీనివాస్ అనే వ్యక్తి వాహనంలో తరలిస్తున్న 72 బ్యాటరీ స్టౌలను గుర్తించి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. వాహనాన్ని, 72 బ్యాటరీ స్టౌలను సీజ్ చేసి గ్రీవెన్స్ సెల్‌కు అప్పగించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. తనికీల్లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్

జగిత్యాల రూరల్, అక్టోబర్ 25: భార్యను హత్య చేసిన భర్తను అరెస్ట్ చేసినట్లు జగిత్యాల రూరల్ సీఐ ఆరిఫ్ అలీఖాన్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం, కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామానికి చెందిన కన్నం వెంకయ్య తన కూతురు సుమలతను జగిత్యాల మండలం తారకరామనగర్‌కు చెందిన కట్ట సంజయ్ అలియాస్ సంజీవ్‌కు ఇచ్చి వివాహం చేశాడు. పెండ్లి జరిగిన ఏడాది నుంచి అదనంగా రూ. 5లక్షల కట్నం కోసం భార్య సుమలతను సంజీవ్ శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేసేవాడు. కట్నం తీసుకరాకపోతే కాల్వలో వేసి చంపుతానని బెదిరింపులకు పాల్పడేవాడని, ఈ క్రమంలోనే ఈ నెల 23న గొంతు నులిమి హత్యచేశాడని మృతురాలి తండ్రి కన్నం వెంకయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితుడు సంజీవ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# ప్రజల్లో ధైర్యం నింపేందుకే ఫ్లాగ్ మార్చ్

■ ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ■ కేంద్ర సాయుధ బలగాలు, పోలీసులతో ఫ్లాగ్ మార్చ్



జెండా ఊపి ఫ్లాగ్ మార్చ్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

జగిత్యాల కలెక్టరేట్, అక్టోబర్ 25: ఎన్నికల నేపథ్యంలో జిల్లా ప్రజల్లో ధైర్యం నింపేందుకే కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు అధికారులు, సిబ్బందితో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నిల నిర్వహణకు కేంద్ర సాయుధ బలగాలైన బీఎస్ఎఫ్‌కు చెందిన రెండు కంపెనీలు జిల్లాకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో బీఎస్ఎఫ్ బలగాలు, పోలీసులు జగిత్యాల పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద ఫ్లాగ్ మార్చ్‌ను ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. పాత బస్టాండ్ నుంచి టవర్ సర్కిల్ మీదుగా పట్టణంలోని అన్ని ప్రధానదారుల గుండా మొత్తం ఐదు కిలోమీటర్ల మేర ఈ ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్‌ను ప్రారంభించిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, స్వేచ్ఛగా నిర్వహించేందుకు స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధ బలగాలు పనిచేస్తాయని, దీనిలో భాగంగానే జిల్లాకు రెండు కంపెనీలు వచ్చాయని, రానున్న కాలంలో మరో ఆరు కంపెనీలు జిల్లాకు చేరుకుంటాయని తెలిపారు. మొత్తం ఎనిమిది కేంద్ర సాయుధ కంపెనీలు, స్థానిక పోలీసులు ఎన్నికలు సాఫీగా జరిగేందకు చర్యలు చేపడుతామన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా వారి



ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న బీఎస్ఎఫ్ జవాన్లు, పోలీసులు

లో ధైర్యం నింపేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని, జిల్లాలోని అన్ని ప్రధాన పట్టణాల్లో ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని ఓటర్లు స్వేచ్ఛగా తరలివెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకర్‌రావు, భీంరావు, బీఎస్ఎఫ్ కంపెనీ కమాండెంట్లు దీపకార్, సునీల్ కుమార్, డీఎస్పీలు రవీంద్రకుమార్, వెంకటస్వామి, రవీంద్రరెడ్డి, జగిత్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ నటేశ్, జగిత్యాల రూరల్, ధర్మపురి, మల్యాల, కోరుట్ల సీఐలు ఆరిఫ్ అలీఖాన్, రమణమూర్తి, కోటేశ్వర్, ప్రవీణ్, ఆర్ఐ జానీ మియా, బీఎస్ఎఫ్ జవాన్లు, పోలీసులు పాల్గొన్నారు.

### కేంద్ర బలగాలతో ఎస్పీ సమావేశం

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ బీఎస్ఎఫ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోలింగ్ రోజు, పోలింగ్‌కు ముందు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా నియంత్రించేంచడమే లక్ష్యంగా పనిచేసేందుకే కేంద్ర సాయుధ బలగాలను ఎన్నికల సంఘం జిల్లాకు కేటాయించిందన్నారు. సమస్యాత్మక పోలీస్ స్టేషన్లు, రూట్ బందోబస్తు, కీలకమైన ప్రాంతాల్లో కేంద్ర బలగాలను మోహరిస్తామని వెల్లడించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ఈ నేపథ్యంలోనే కేంద్ర బలగాలతో ఆయా గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తామని చెప్పారు. చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తామన్నారు. కేంద్ర బలగాలకు వసతి సౌకర్యాలు కల్పించాలని డీఎస్పీలను ఎస్పీ ఆదేశించారు.

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

సారంగాపూర్, అక్టోబర్ 25: బీర్‌పూర్ మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం ఇండియా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్యశిబిరంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, వైద్యులు, పాల్గొన్నారు.

## లోన్ యాప్ పేరిట రూ.22వేల టోకరా

**ఠాణాలో బాధితుడి ఫిర్యాదు**

జగిత్యాల కలెక్టరేట్, అక్టోబర్ 25: లోన్ యాప్ పేరిట ఓ వ్యక్తి నుంచి సైబ ర్ మోసగాళ్లు రూ.22వేలు కాజేసినట్లు జగిత్యాల టౌన్ సీఐ నటేశ్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం, జగిత్యాల పట్టణానికి చెందిన కట్ల గంగాధర్‌కు ఇండియన్ బుల్స్ నుంచి లోన్ వచ్చింది.. క్లయిం చేసుకోవాలని పదేపదే ఫోన్లు చేశారు. నమ్మిన గంగాధర్ సదరు కంపెనీకి తిరిగి ఫోన్ చేయగా, జీఎస్టీ, లోన్ ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుందని, దఫదఫాలుగా రూ. 22వేలు వసూలు చేశారు. అనుమానం వచ్చి గట్టిగా అడగడంతో సదరు కంపెనీ వారు ఫోన్ స్విచాఫ్ చేయడంతో మోసపోయానని గ్రహించి ఠాణాలో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు సీఐ తెలిపారు.